# బీఆర్ఎస్‌దే విజయం

- ఆగం కావొద్దు.. ఆలోచించి ఓటెయ్యాలె..
- కాంగ్రెస్‌కు 11సార్లు అవకాశమిస్తే ఏం చేసింది?
- పట్టుమని పదిమంది పేర్లు ప్రకటించలేని దుస్థితి బీజేపీది..
- అధికారంలోకి రాగానే దశలవారీగా రూ.5016కు పింఛన్ పెంపు
- 93 లక్షల మందికి కేసీఆర్ బీమా
- పేదలకు రూ.400కే గ్యాస్ సిలిండర్
- మంత్రి సత్యవతి రాథోడ్
- ప్రజల మనోభావాలకు అనుగుణంగానే మేనిఫెస్టో
- ఎంపీ, జిల్లా అధ్యక్షురాలు కవిత
- ప్రజల ఆశీస్సులతో మూడోసారి బరిలోకి..
- మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్


సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సత్యవతి, చిత్రంలో ఎంపీ కవిత, ఎమ్మెల్యే అభ్యర్థి శంకర్‌నాయక్

మహబూబాబాద్, అక్టోబర్ 17: దేశంలో 29వ రాష్ట్రంగా ఆవిర్భవించిన తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పటిష్టంగా ఉందని, రానున్న ఎన్నికల్లో మూడోసారి విజయం సాధించడం ఖాయమని రాష్ట్ర గిరిజన, స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి సత్యవతిరాథోడ్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో మహబూబాబాద్ ఎంపీ, జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో విశిష్ట అతిథిగా మంత్రి, నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే శంకర్‌నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి దాదాపుగా 11 సార్లు కాంగ్రెస్ పార్టీకి ప్రజలు అధికారం కట్టబెడితే.., ఈ ప్రాంతానికి వారు చేసిందేమీ లేదన్నారు. మళ్లీ ఒక్క చాన్స్ అంటూ ప్రజలను మోసం చేసేందుకు వస్తున్నారని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. పట్టుమని పదిమంది పేర్లు ప్రకటించలేని దుస్థితి బీజేపీదని, అన్ని నియోజకవర్గాల్లో అభ్యర్థులను నిలబెట్టలేని పరిస్థితి కాంగ్రెస్‌దని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ ఒక్కసారే 105 మంది అభ్యర్థులను ప్రకటించి దేశంలో చరిత్ర సృష్టించిందన్నారు. ఇప్పటి వరకు ఏ రాష్ట్రంలో కూడా 105 స్థానాలను ఏక కాలంలో ఏ పార్టీ ప్రకటించలేదన్నారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆసరా పింఛన్లను రూ.2016 నుంచి దశలవారీగా రూ.5016కు పెంచుతామన్నారు. రైతు బీమా మాదిరిగానే రాష్ట్రంలో సాధారణ ప్రజలకు కేసీఆర్ బీమాను అమలు చేస్తామని, దాదాపు 93 లక్షల మందికి ప్రయోజనం చేకూరుతుందన్నారు. తెలంగాణలో రూ.500కే గ్యాస్ సిలిండర్, రూ.4016 పింఛన్‌ను ప్రకటించిన కాంగ్రెస్ వారు పాలించే రాష్ట్రాల్లో ఇలాంటి పథకాలను ఎందుకు అమలు చేయడం లేదో చెప్పాలని ప్రశ్నించారు. నెరవేర్చలేని హామీలతో ప్రజలను మోసం చేయాలని కాంగ్రెస్ పార్టీ చూస్తుందని, ప్రజలు గమనించాలని కోరారు. కర్ణాటక నుంచి డబ్బులు తెచ్చి తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రావాలని చూస్తుందని మండిపడ్డారు. 2014, 2018 పరిస్థితే 2013లోనూ కాంగ్రెస్‌కు ఎదురవుతుందన్నారు. కాంగ్రెస్ పాలనలో ఉమ్మడి రాష్ట్రంలో 24 లక్షల మందికి రూ.200 చొప్పున పింఛన్ ఇచ్చేవారని, నేడు బీఆర్ఎస్ ప్రభుత్వం కేవలం తెలంగాణలోనే 45లక్షల మందికి ఆసరా పింఛన్లు రూ.2016 అందిస్తున్నదన్నారు. ప్రతి నిరుపేద సంతోషంగా ఉండాలనే సీఎం కేసీఆర్ సంక్షేమ పథకాలను అందిస్తున్నారని తెలిపారు. రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికీ సన్నబియ్యం ఇస్తామన్నారు. బీజేపీ గ్యాస్ ధరలను పెంచితే, బీఆర్ఎస్ తగ్గిస్తున్నదని, అధికారంలోకి రాగానే రూ.400కే గ్యాస్ సిలిండర్, సౌభాగ్యలక్ష్మి పథకం ద్వారా అర్హులైన మహిళలకు నెలకు రూ.3016 అందిస్తామన్నారు. కేసీఆర్‌కు ప్రజలు అండగా నిలిచి మరోమారు సీఎంను చేయాలని విజ్ఞప్తి చేశారు. ఎంపీ కవిత మాట్లాడుతూ.. ప్రజల మనోభావాలకు అనుగుణంగానే సీఎం కేసీఆర్ మేనిఫెస్టో రూపొందించినట్లు తెలిపారు. ఇకపై ఎన్నికలకు సంబంధించిన ప్రతి కార్యక్రమం జిల్లా కార్యాలయం నుంచే నిర్వహిస్తామని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థి శంకర్‌నాయక్‌ను గెలిపించేందుకు ప్రతి కార్యకర్త పని చేయాలని కోరారు. ఎమ్మెల్యే శంకర్‌నాయక్ మాట్లాడుతూ.. ప్రజల ఆశీస్సులు, సీఎం కేసీఆర్ దీవెనలతో మూడోసారి బీఆర్ఎస్ బీఫాం పొందినట్లు తెలిపారు. ఎంపీటీసీలు, సర్పంచులు, జడ్పీటీసీలు, ఎంపీపీలు బీఆర్ఎస్ గెలుపునకు కృషి చేయాలని కోరారు. కష్టపడి పనిచేసిన వారికి రానున్న రోజుల్లో తగిన గుర్తింపు ఉంటుందని చెప్పారు. సీఎం కేసీఆర్ ప్రకటించిన మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్‌పర్సన్ ఆంగోత్ బిందు, మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, వైస్ చైర్మన్ ఎండీ ఫరీద్, మార్నేని వెంకన్న, రఘు, మండల అధ్యక్షుడు తేళ్ల శ్రీనివాస్, మహబూబాబాద్ యూత్ అధ్యక్షుడు యాళ్ల మురళీధర్‌రెడ్డి, నెల్లికుదురు జడ్పీటీసీ మేకపోతుల శ్రీనివాస్‌రెడ్డి, పరిపాటి వెంకట్‌రెడ్డి, ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి, జడ్పీటీసీ లూనావత్ ప్రియాంక, పట్టణ అధ్యక్షుడు గద్దె రవి, ప్రధాన కార్యదర్శి గోగుల రాజు, పర్కాల శ్రీనివాస్‌రెడ్డి, మర్రి రంగారావు, మాదారపు సత్యనారాయణ, జడ్పీ కో ఆప్షన్ మెంబర్ మహబూబ్‌పాషా, బాలాజీనాయక్, ఊకంటి యాకూబ్‌రెడ్డి, ఆత్మ చైర్మన్ నెహ్రూరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ రంజిత్, గుండా రాజశేఖర్ పాల్గొన్నారు.


సమావేశంలో పాల్గొన్న నియోజకవర్గస్థాయి ముఖ్య కార్యకర్తలు


రాయపర్తిలో రామ్మూర్తి పాడె మోస్తున్న మంత్రి దయాకర్‌రావు

## కార్యకర్తల మరణాలు బాధిస్తున్నాయి..

- బాధిత కుటుంబాలను అన్ని విధాలా ఆదుకుంటా..
- రాష్ట్ర పంచాయతీరాజ్ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

రాయపర్తి, అక్టోబర్ 17 : తనకు రాజకీయంగా ఆయువు పట్టుగా ఉంటున్న రాయపర్తి మండలంలో ఇటీవలి కాలంలో పలు కారణాలతో నేతలు, కార్యకర్తలు, తన అభిమానులు మృత్యువాత పడుతున్నారని, వారి మరణ వార్తలు తన హృదయాన్ని తీవ్రంగా కలచి వేస్తున్నాయని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం మండలంలోని సన్నూరు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ కార్యకర్త, వార్డు మాజీ సభ్యుడు కోల రామ్మూర్తిగౌడ్ తీవ్ర అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మంత్రి నివాసానికి చేరుకుని రామ్మూర్తి మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. అంతిమ యాత్రలో పాడె మోశారు. రామ్మూర్తి తండ్రి, కుమారుడు, కుటుంబ సభ్యులను ఓదార్చే క్రమంలో తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. మంత్రి వెంట గ్రామ సర్పంచ్ నలమాస సారయ్య, బీఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల నాయకులు గూబ అశోక్‌కుమార్, పయ్యావుల కొమురుమల్లు, దీకొండ సంపత్, బొమ్మెర అశోక్‌కుమార్ పాల్గొన్నారు.


ఎర్రబెల్లి దయాకర్‌రావుకు మద్దతు తెలుపుతున్న వెలికట్ట గ్రామ గొల్ల కుర్మలు

## బీఆర్ఎస్‌తోనే యాదవుల సంక్షేమం

**పంచాయతీరాజ్ శాఖ మంత్రి దయాకర్‌రావు**

తొర్రూరు, అక్టోబర్17 :బీఆర్ఎస్ పాలనలోనే యాదవులకు తగిన గుర్తింపు లభించిందని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. మండలంలోని వెలికట్ట గ్రామానికి చెందిన యాదవ కులస్తులు మంగళవారం మంత్రి ఎర్రబెల్లికి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. 76 ఏండ్ల స్వతంత్ర భారతదేశంలో యాదవులను ఏ ప్రభుత్వం గుర్తించలేదని, ముఖ్యమంత్రి కేసీఆర్ గుర్తించి సంక్షేమంలో పెద్దపీట వేశారని తెలిపారు. కష్టకాలంలో తనను కాపాడుకున్నది యాదవులేనని, ఈ ఎన్నికల్లో గెలిచాక వారి రుణం తీర్చుకుంటానని తెలిపారు. కార్యక్రమంలో జడ్పీ ఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్, వెలికట్ట సర్పంచ్ పోసాని పుష్పలీలాసంతోష్, ఎంపీటీసీ మల్లమ్మ, నాయకులు పోసాని రాములు, బత్తుల యాకయ్య, తక్కళ్లపల్లి దేవేందర్‌రావు, నాయకులు పాల్గొన్నారు.

# మ్యానిఫెస్టోతో ప్రతి ఒక్కరికీ మేలు

- ప్రతిపక్షాలకు దిమ్మతిరిగేలా బీఆర్ఎస్ హామీలు
- సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలి
- డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్


నర్సింహులపేటలో బీఆర్ఎస్ నాయకులతో ఎమ్మెల్యే రెడ్యానాయక్

నర్సింహులపేట, అక్టోబర్17: సీఎం కేసీఆర్ ప్రకటించిన ఎన్నికల మ్యానిఫెస్టో అన్నివర్గాల ప్రజలకు మేలు చేసేలా ఉం దని డోర్నకల్ ఎమ్మెల్యే ధరంసోత్ రెడ్యానాయక్ అన్నారు. మంగళవారం ఆయన మండల కేంద్రంలో మాజీ సర్పంచ్ బండ భిక్షంరెడ్డి, జయపురంలో మాజీ ఎంపీటీసీ సుగుణమ్మ, బొజ్జన్నపేట శివారు భీమ్లాతండాలో బానోత్ సర్వన్‌ను పరామర్శించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ..ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలతోపాటు ఇటీవల సీఎం కేసీఆర్ ప్రకటించిన మ్యానిఫెస్టోను కార్యకర్తలు ప్రతి ఇంటికీ తిరుగుతూ ప్రజలకు వివరించాలన్నారు. రాష్ట్రంలోని 93లక్షల మంది తెల్లరేషన్‌కార్డుదారులకు రూ.5లక్షల చొప్పున కేసీఆర్ బీమా, రూ.15లక్షలతో కేసీఆర్ ఆరోగ్యరక్ష, రైతుబంధు రూ.12వేల నుంచి దశలవారీగా రూ.16వేలకు పెంచినట్లు తెలిపారు. పార్టీ కోసం కష్టపడే వారికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ పార్టీకి రోజురోజుకూ ఆదరణ పెరుగుతున్నదని, పేదల కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికీ తీసుకెళ్లి తన గెలుపునకు కృషి చేయాలని నాయకులు, కార్యకర్తలను కోరారు. సీఎం కేసీఆర్ సహకారంతో కోట్లాది రూపాయల నిధులు తీసుకొచ్చి నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అగ్రగామిగా నిలిపినట్లు తెలిపారు. ప్రభుత్వంపై సోషల్ మీడియాలో చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని కార్యకర్తలు ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలన్నారు. సీఎం కేసీఆర్ అమలుచేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు దేశంలో ఏ రాష్ట్రంలో లేవని, సంక్షేమంలో నంబర్‌వన్‌గా తెలంగాణ నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు టేకుల యాదగిరెడ్డి, కొమ్మినేని రవీందర్, మండల అధ్యక్షుడు మైదం దేవేందర్, ధర్మారపు వేణు, రైతుబంధు కన్వీనర్లు యల్లు మధుసూదన్‌రెడ్డి, ఓలాద్రి మల్లారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ సంపెట రాము, వైస్ఎంపీపీ జాటోత్ దేవేందర్, సర్పంచ్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు శంకర్‌గౌడ్, గుగులోత్ రవి, మధురెడ్డి, వెంకన్న, సత్తిరెడ్డి, లింగారెడ్డి, అశోక్‌రెడ్డి, కిషన్‌నాయక్, హచ్చు, నర్సింహారెడ్డి, రామన్న, చంద్రశేఖర్, లింగ్యా, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.